*Issued on 28-11-61*

Volume. III

No. 2

7th March, 1961
(Tuesday)
16th Phalguna 1882 S.E

# Andhra Pradesh Legislative Assembly Debates

## OFFICIAL REPORT

### Part II—Proceedings other than Questions and Answers

CONTENTS

| | Pages |
|---|---|
| Privilege Motion : | |
| re: Early Publication of Budget speech for 1961-62 ... | 83-100 |
| Point of information: | |
| re: Letter of resignation from Sri S. B. P. Pattabhi Rama Rao, Minister for Education ... | 100 |
| Condolence Motion: | |
| re: Demise of Sri G.B. Pant, Union Home Minister ... | 101-104 |

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
# DEBATES

[Part II-Proceedings other than Questions and Answers]

OFFICIAL REPORT

---

*Twenty third day of the Eleventh Session*
*of the Andhra Pradesh Legislative Assembly*

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

*Tuesday, the 7th March, 1961*

The House met at Half Past Eight of the Clock

*[ Mr. Speaker in the Chair ]*

## QUESTIONS AND ANSWERS

(SEE PART I)

## PRIVILEGE MOTION

### *Re : Early Publication of Budget Speech for 1961-62*

*శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) . అధ్యక్షా, బడ్జెటును 20 వ తేదీ 4 గంటలకు ఇక్కడ ప్రవేశపెట్టారు. బడ్జెటు కాపీ మద్రాసులో బయలుదేరే విమానములో—అది అచ్చుఅయి ఆంధ్రపత్రికలో వచ్చినది శాసనసభలో ఈ బడ్జెటు కాపీని ఇవ్వకపూర్వము ఇంక ఎవ్వరికీ ఇవ్వకూడదు బ్రహ్మానందరెడ్డి గారు ఒక స్టేటుమెంటు ఇస్తూ నేను ఇది సంప్రదాయముగా చేస్తున్నాను. పత్రికలకు ముందు ఇస్తున్నాం వారిని ముందు ప్రచురించవద్దని మాత్రము చెపుతున్నాము. కాని ఈ సంవత్సరం ఆంధ్రపత్రికలో ముందు ప్రచురించారు కనుక అది తప్పు అవుతుందేమో! విజయవాడ మొదలగు, ప్రదేశాలలో కలెక్టర్లద్వారా అందిస్తున్నాము. "మద్రాసులో వున్న పత్రికలవారికి ఇవ్వడానికి మద్రాసు ప్రభుత్వపు సెక్రటరీకి అందిస్తున్నాము" అని చెప్పారు. దీనినిబట్టి press వారికి ముందు ఇచ్చారని తెలుస్తోంది. సరే press privilege అనుకోండి. కలెక్టర్లకు ముందు ఇచ్చారు, అది privilege question కాదు. పరాయి రాష్ట్రప్రభుత్వానికి మన బడ్జెటు కాపీని ముందు అందించారు శాసనసభ్యులకు అందించకపూర్వము ఇతర అధికారులకు గాని, ఇతర ప్రభుత్వానికి గాని అందించవచ్చునా అనేది నా ప్రశ్న. ఇది ఒక్క Finance department వరకే confine అవుతుంది కాని ఇతర డిపార్టుమెంట్లకుకూడ ఇవ్వరు, కేంద్రప్రభుత్వపు

బడ్జెటులో రెండుభాగాలున్నవి, Part I, part II. Part I లో general speech వుంటుంది. Part II లో taxation proposals ఉంటాయి Taxation proposals చాల secret గా వుంచుతారు ఒకవేళ press కు ఇచ్చినా Part I మాత్రమే ఇస్తారు Part II ఇవ్వరు. Press కు ముందు ఇవ్వడం సంప్రదాయముగా వుంది అంటారు అది అటు వుంచండి మనకు ఒక రిపోర్టు. మనము అసలు ఇవ్వడానికి వీలులేదు. దీనిలో taxation లేదు కదా ఈ సంవత్సరము. ఇస్తే ఏమీ అని తమరు ప్రశ్న వేయవచ్చు Taxation వున్నదా లేదా అనేది మనము వారికి ఇవ్వడముతోటే తెలుస్తుంది ఇవ్వకుండా hold-up చేస్తే taxation వుందని తెలుస్తుంది ఈ indication అప్పుడే వస్తుంది. మద్రాసు గవర్నమెంటు సెక్రటరీకి మన బడ్జెటును వంపించినందువల్ల Inter State taxes వగైరాలు వుంటే వారికి ముందు తెలియడానికి అవకాశ ముంటుంది. దానివల్ల మనకు నష్టమువస్తుంది. శాసనసభ్యులకు తెలిసేముందు బయటకు రాకూడదు ఈ పేపరు మద్రాసులో మధ్యాహ్నము గం 3-30 కు అమ్మకానికి వస్తుంది. ఈ విషయములో technical points ఏమిటా అని ముఖ్యమంత్రిగారు చూస్తున్నట్లు ఈవేళ ఉదయము పత్రికలో వచ్చింది అది న్యూస్ మాత్రమే కాని వారి స్టేటుమెంటు కాదు.

*Mr. Speaker:* It is not a question of budget leakage. It is a question of a practice of openly giving a copy of the budget by the Government to the people.

బడ్జెట్ లీకేజ్ అంటే అంటే ఎవరో ఎత్తుకుపోయి ఎవరికో అమ్ముకోవటం అది రైటా రాంగా అన్నది ప్రశ్న తప్ప లీకేజ్ ప్రశ్న లేదు బడ్జెట్ లీకేజ్ అంటే దొంగతనం చేయటం. It does not come under breach of privilege కాని దీనిలో ప్రివిలేజ్ క్వశ్చన్ వుంటుంది. గవర్నమెంటువారు మెంబర్స్‌కంటె ముందుగా మరొకరికి ఇవ్వవచ్చునా ? లేదా ? అన్నదే క్వశ్చన్ తప్ప లేకేజ్ క్వశ్చన్ లేదు లీకేజ్ క్వశ్చన్‌లో అయితే ప్రివిలేజ్ లేదని తీర్పులు వచ్చాయి. లీకేజ్ అయితే దొంగతనం చేసినవాడ్ని పట్టుకొంటారు. It goes to criminal court. That has nothing to do with this ఇది ఓపెన్‌గా గవర్నమెంటు ప్రాక్టీసు చేస్తున్నది అది రైటా ? రాంగా అన్నదే డిస్కస్ చేయాలి

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : నా పాయింట్ కూడ అదేనండి. లీకేజ్ క్వశ్చన్ అక్కరలేదు. అసలు ప్రివిలేజ్ క్వశ్చన్ ఏమిటంటే బడ్జెట్‌ను లెజిస్లేచర్‌కు ఇవ్వాలి లెజిస్లేచర్ వాడికి ముందు ఎవరికి ఇచ్చినప్పటికీ శాసనసభ్యుల

హక్కును మరొకరికి ఇచ్చినట్లు అవుతుంది. ముందు పత్రికకు ఇచ్చారు పత్రికకే కాకుండా ప్రధానంగా మరొక సీరియస్ పాయింట్ ఏమిటంటే మద్రాసు గవర్నమెంటు సెక్రటరీగారికి ఇచ్చారు అది బ్రహ్మానందరెడ్డిగారి స్టేట్‌మెంటు లోనే వుంది ఇద్దరికీ ఇచ్చినట్లు వారు ఒప్పుకొన్నారు మాకంటె ముందువారికి ఇవ్వటం తప్పు అని నేను చెబుతున్నాను కన్వెన్షన్ అంటే కేంద్రప్రభుత్వంకూడ మొత్తం బడ్జెటును ఇవ్వటం లేదు. మనకు వున్నదే ఒకటి ఆ ఒక్క భాగాన్ని ముందు ఇవ్వటం — అదే ఇవ్వకూడదు. అలా ఇచ్చారు కనుక హౌస్‌యొక్క ప్రివిలేజ్ అవుతుంది కనుక దానిని గమనించాలని కోరుతున్నాను

*శ్రీ పి రాజగోపాలనాయుడు (తవనంపల్లి) హౌస్‌యొక్క ప్రివిలేజ్ ఏమిటంటే సెలక్టు కమిటీ రిపోర్టు కాని, లేక బడ్జెటుకాని ఇక్కడ ప్రవేశ పెట్టిన తరువాతనే ప్రెస్‌కు కాని, మిగిలినవారికి గాని ఇవ్వాలనే ప్రశ్నమీద మాట్లాడుతున్నాము వావిలాల గోపాలకృష్ణయ్యగారు చెప్పిన పాయింట్‌నే నేనుకూడ స్ట్రెస్ చేస్తున్నాను 20 తేదీ సాయంకాలం 4 గంటలకు మంత్రిగారు సభకు బడ్జెటును సమర్పించారు కాని అంతకుముందే ఇది ప్రింట్ అయివుంది సుమారు రెండున్నర గంటలకు ఆంధ్రపత్రికవారు ప్రింట్ చేశారు మూడున్నరకు విడుదల చేశారు. రెండున్నరకే ప్రింట్ అయినదంటే అంతకుముందేవారికి అందివుండాలి. మనకు సమర్పించిన తరువాత వారికి ఇవ్వాలా ? అక్కరలేదా ? అనేదే ప్రస్తుత ప్రశ్న అది రెండున్నరకే ప్రింటు అయినది కనుక వారికి ముందే ఇచ్చివున్నారని రుజువు అయినది దానినిబట్టి బ్రీచ్ ఆఫ్ ప్రెవిలేజ్ అవునా ? కాదా ? అనేది మనం చూడాలి ఒకసారి పార్లమెంటులో వివాదం వచ్చింది దానికి సమధానం చెబుతూ "though the leakage of the budget proposals may not constitute a breach of privilege of the House, the Parliament has ample power to enquire into the conduct of a Minister. It is with regard to budget leakage."అన్నారు. అదివేరు అది క్రిమినల్ కేస్ క్రిందకు వస్తుంది. పార్లమెంటులో ప్రివిలేజ్ క్వశ్చన్ తీసుకురాలేదు. దానికి సంబంధించి ఒకటి చదివి వినిపిస్తాను

Budget disclosure : Dalton's Case :

Mr. Churchill : "May I ask the Prime Minister whether his attention has been drawn to a notice of motion which stands on the paper and in the name of the other hon. Members on the subject of a Select Committee report to enquire into the circumstances of the disclosure of the budget information last week ?"

అక్కడ వారు సెలక్ట్ కమిటీని వేయాలనే మోషన్ తెచ్చారు. కనుక ప్రివిలేజ్ మోషన్ తీసుకురాలేదు రెండవది Thomas case

Mr. Atlee : "Is it not clear that there is now a *prima facie* case for enquiry and in view of the amount of rumours and of discussion in the papers, is it not desirable that a commission with full power to obtain evidence should be set up at once"

రెండుసార్లు కూడా ప్రివిలేజ్ మోషన్ తీసుకురాలేదు సెలక్ట్ కమిటీ వేయాలని, డిస్క్లోజర్‌కు సంబంధించి ఎంక్వయిరీ చేయవలసినదని తీసుకు వచ్చారు. పార్లమెంట్ స్పీకర్‌గారు ఇచ్చిన రూలింగులో "It may not constitute a breach of privilege of the House" అని వుంది అయినా అది మనమీద బైండింగ్ కాదు.

మిష్టర్ స్పీకర్ : కాకపోయినా — It is a good precedent.

శ్రీ పి రాజగోపాలనాయుడు : సెలక్ట్ కమిటి వేయాలని మాత్రమే వారు మోషన్ తీసుకువచ్చారు. కాబట్టి దానిమీదనే రూలింగ్ ఇచ్చారు.

*Mr. Speaker :* "Improper revelation of the budget proposals secretly, clandestinely and with ulterior motives" అని అక్కడ వచ్చింది.

శ్రీ పి. రాజగోపాలనాయుడు : సెలక్టుకమిటీ రిపోర్టు కూడ ఎసంబ్లీకి ఇవ్వకుండా ముందు ప్రకటనచేస్తే అది ప్రివిలేజ్ క్రిందకు వస్తుందా? Whether there is an intention or not and whether it comes under breach of privilege or not is the question. It is in the hands of others and not in the hands of the House

*Mr. Speaker :* It is given to the press and certain constituted authorities.

శ్రీ పి. రాజగోపాలనాయుడు · దానిని మంత్రిగారు ఉద్దేశపూర్వకంగా ఇచ్చారా ? లేదా ? అనే ప్రశ్న ఎరైజ్ కాదు. ఎసంబ్లీకంటె ముందు వారికి ఇచ్చారన్నదే ప్రశ్న. అలా ఇవ్వవచ్చునా ? లేదా ? మనకు తెల్సినంతవరకు గవర్నమెంటుకు ఆథరైజేషన్ ఏమీ లేదు. ఒక జి. వొ. కాని, లేదా ఒక స్టాట్యూటరీ ప్రావిజన్ గాని ఈ విధంగా ప్రెస్‌కు ముందు ఇవ్వవచ్చునని లేదు. కాబట్టి అసలు ఈ Select Committee reports కంటెకూడా బడ్జెట్ చాలా ప్రధానమైంది కాబట్టి ముందుగా దాన్ని press కు ఇవ్వకూడ దనేదే point. ముందుగా ఇచ్చినందువల్ల, ఇది privilege క్రిందికి వస్తుంది. కాబట్టి ఆ privilege విషయమై మీరు ఆలోచించవలసిందని నేను కోరుతున్నాను.

*డా. యం. చెన్నారెడ్డి (వికారాబాద్-జనరల్). Press కు ముందుగా ఇవ్వడం అనే ఆచారం ఇదివరకు కొంతకాలంనుంచి ఆచరణలో ఉన్నది అది సరిఅయినదా లేదా అనేది తాము ఆలోచిస్తామని ఇదివరకే సెలవుఇచ్చారు. అది మీరు వివరంగా ఆలోచిస్తారని మేము ఆశిస్తున్నాము అయితే, మద్రాసులో, వెనుకటి రాజగోపాలాచారిగారి కాలములో వారు Budget present చేసే టప్పుడు, 11 గంటలకు present చేస్తూ, 11 గంటలకే అది ఇస్తూఉంటే సరిపోయిందేమోగాని ఇదిమాత్రం సక్రమంగా ఉన్నట్లు కన్పడదు. అయినా, మీరు అది వివరంగా ఆలోచిస్తామన్నారు గనుక, మీకు అది వదలిపెడుతున్నాము. ఆ వివరాలన్నీ మీరు ప్రభుత్వంనుంచి తెప్పించుకొని చేస్తారని ఆశిస్తున్నాము. రెండవది, ఇవి ఆంధ్రపత్రికకు ముందుగా 11 గంటలకు అందించినా, "not to be published before 5-00 p. m" అని instructions ఉన్నాయి. ఆ instructions ను ఆచరణలో పెట్టడంలో ఏమైనా పొరబాటు జరిగిందా, ఎప్పుడు publish అయింది, publish చేయడానికి ఒక సమయం ఏర్పాటు చేసినపుడు, పత్రికవారు ఎందుకు దానిని అతిక్రమించారు అనే వివరాలు జాగ్రత్తగా చూచుకొంటే ఇప్పుడు, ఈ సంవత్సరం జరిగిన వ్యవహారం ఇంతటితో సరిపోతుందని నాకు అనిపిస్తున్నది వారు 'Andhra Pradesh Publication' అని వేరుగా పెట్టినా, మద్రాసులో, మూడుగంటలకో ఎప్పుడో publish అవుతుందికదా. కనుక అక్కడ ముందుగా release అవుతుందా లేదా, ఇక్కడికి ఎన్నిగంటలకు చేరుతుంది అనే వివరాలు మీరు తెప్పించుకొనైనా, లేక దీనిని Privileges Committee కి పంపించి అయినా తేలిస్తే బాగుంటుందని నేను మనవిచేస్తున్నాను. నావరకు, ప్రభుత్వము ఇది ముందుగా press కు ఇవ్వడం తప్పు. Press ద్వారా ఇంకొకరు తీసుకొనేదానికి వీలుంటుంది కాబట్టి అటువంటి అవకాశం లేకుండాపోతేనె బాగుంటుందని నాకు అనిపించినా, మీకే దానిని వదలిపెడుతున్నాను. దీనిని Privileges Committee కి పంపించడం మంచిదని ఈ పత్రిక ఎప్పుడు publish అయింది, ఎప్పుడు వచ్చింది అనే సంగతి తేలిపోతే బాగుంటుందని మనవిచేస్తున్నాను

**Sri Gopalrao Ekbote (High Court):* Mr. Speaker Sir, as you rightly pointed out, the point is really very important viz., that before the budget is actually presented to this House, should it or should it not be given to the press in advance for immediate and correct publication of the budget. That is the point which was the subject-matter of discussion on several other occasions also. It is of course, usually an accepted practice and

previlege that no document can be released by the Government—and ofcourse a most important document like the Budget—before it is presented to this House. That is the general convention and a privilege which the House is entitled to. But the point which you have suggested is important. It is not a question of privilege as has been rightly pointed out even by my friend from the opposition The point is that it is a breach of confidence reposed by the Government in the Press. It is a breach of relationship which exists as a matter of convention, and I am one of those who would like to support this convention viz., that the documents which are released to the press should not have been in the Press before they are actually presented to the House. This convention must not only be respected by the Government, but it is...

*Mr. Speaker :* Were you doing it during your days ?

*Sri Gopalrao Ekbote :* Yes, we were doing it and every other State does it and even the Centre, to my knowledge, does it. It is always given in a sealed cover with definite instructions that it should not be published before such and such an hour on such and such a date. It is the bounden obligation

*Mr. Speaker .* You were a Minister. So in your days, you were giving an advance copy ?

*Sri Gopalrao Ekbote :* We used to give. Even with regard to the results of the examinations we used to give a copy in advance because the press had given an undertaking that it will not be released before the appointed hour. It is a matter of convention and mutual relationship which must be maintained by the Press and it a breach of confidence which is reposed in that particular Press. It has nothing to do with the Assembly. The only point which we should insist on Government and the Press concerned is that they should find out by sitting together as to how that leakage had occured.

*Mr. Speaker:* Why should they repose more confidence in the Press before they present the budget in the House? Whether you did it or not is not the question.

Why should they trust the press, their reporters, printers and publishers ?

*Sri Gopala Rao Ekbote :* The clear answer to this would be only this, that the press being the most important aspect of the whole democratic working of the State machinery, Budget copies were given. In the nature of things, before the budget is presented to the House it was brought to the notice of several other persons unconnected with this Assembly, not only the Cabinet but also the Finance Department and other departments. If you strictly adhere to this principle, there are so many breaches at that level altogether and as a part of that machinery which has to deal with this budget, the Press comes into the picture and it is for the press to keep up this morale, obligation and not to observe it in the breach, and if some press has done it, it is for the Government.

*Mr. Speaker :* What do you say in this case, whether the 'Andhra Patrika' acted correctly or not ?

*Sri Gopal Rao Ekbote :* I do not know the reason for this early publication. It may be neligence on the part of the Press

*Mr. Speaker .* It is admitted that they printed the budget before 3 P. M. At 3 P.M., they posted the copies of 'Andhra Patrika' in the aeroplane. It must have come here by 4.40 P.M From 5 P.M., they were published. So whether the 'Andhra Patrika' was right in printing it at 2-30 P.M., or 3 P.M., and sending the copies here-is the question.

*Sri Gopalrao Ekbote :* It is a clear breach of confidence which the Government resposed in that particular paper. When definite instructions were given not to publish the budget before 5 P. M., it is clearly a case of breach of confidence reposed by the Government. Now it is for the Government to see whether next year or this year any such news should be given in advance to that particular Paper or not. We should not however discourage the practice of giving a copy earlier. The Press also serves an essential duty in this democracy of simultaneously bringing this document to the notice of the public. Of course, this year it is not important as there are no fresh taxation proposals, but

this matter if left as it is next year may be repeated. I would like to request the Government to take this point of view very seriously and see that such papers which do not deserve the confidence ..

*Mr. Speaker :* The Presses have Teleprinters. They can send the news immediately to the press. The next day they will publish. Why should they be allowed to publish in advance? That is the point.

*Sri Gopalrao Ekbote :* Why should we choose this 4 P.M., as the time for presentation of the Budget? Almost all the papers are published in the morning and if it is published the next day, in between that, there should not be enough time for the market to come

*Mr. Speaker :* That night they can print.

*Sri Gopalrao Ekbote :* Usually a practice developed that it should be presented only in the evening to avoid market fluctuations. If it is presented in the morning, it gets before the market. Fluctuations can take place the whole day. Therefore that practice developed and in consonance with that practice, an advance copy is given to the press so that it may accurately appear in the Press. Wrong references or incorrect publication will be a breach of privilege. Therefore that convention has developed and as far as I am concerned I may say that there is nothing wrong in that practice or convention. But whoever violates that convention, Government should be very serious in treating that particular press. But I think those papers who are loyally following this method should not be allowed to suffer by depriving them of this convention, which in my view, is a long-standing convention, not only in this State but in several other States and in the Centre

**Sri R. B. Ramakrishna Raju(Vadamalpet):* Sir, it is a very serious matter. No body, I am sure, can impute any motive to the Government for what they have done. The only question, as you put it, Sir, is whether this convention or practice is correct or good in the interests of the proper administration of the State. The point is, Sir, Mr. Ekbote has been at great length stating that

this convention is good and that our efforts must be to see that this secrecy is maintained by the Press. What is our control over the Press, Sir ? We no doubt send sealed covers to them and ask them to publish only at a particular time. But, if they do not do it, the utmost that we can do is to see that that kind of publication is not given to the Press. How does it satisfy the hon. members in this House ? Now, we send sealed cover. Suppose, some body in the Press office opens it; and suppose the budget contains very serious tax proposals and they leak out. Who is responsible for it ? Are we going to punish the Press for such a kind of leakage ? Now, in this Budget, Sir, I do not see there is any difficulty at all because, there is no tax proposal ; and absolutely there is no trouble at all even if it is published earlier. But that is not the point At any time the budget proposals may contain very serious taxation proposals and if this convention should continue and if proposals should be sent to the Press early, what is the control over the Press ? How does it satisfy the hon. members here ? We have obsolutely no control on the Press. I, therefore, think, Sir, that it would be a very good convention to see that the matter is not sent to the Press before it is presented in the House. If, as hon. Sri Ekbote says the whole day is to be wasted, let the budget be presented at 11 O'clock.

*Mr. Speaker :* What does it matter ? The public will know the next day.

*Sri R. B. Ramakrishana Raju :* Yes, Sir. The point here is that we ought to know it first before any body else knows. If it is said that the Press also must publish it simultaneously, all right, let it be presented at 11 O'clock in the House so that the press will publish it in the evening, the same day. So, Sir, to take proceedings against the Press is absolutely out of question. We are not concerned with it. Let the Government take any action they like. We are not concerned with it. We are only concerned with this point, viz., whether the information can be given to any outside agency— let it be the Press or any other agency—before it is presented in the House. I, therefore, submit, Sir, that it will be in the interests of good administration if you

give the ruling that they ought not to give it to any body else before it is given to the House.

*శ్రీ జి. యల్లమందారెడ్డి (కనిగిరి) : అధ్యక్షా, ఈ విషయములో రెండు సమస్యలు యిమిడి ఉన్నవి అసలు మంత్రిగారు పొరపాటువల్లగాని, ఉద్దేశ పూర్వకంగాగాని ప్రెస్ వారికి యీ సమాచారం యిచ్చారా, లేక గతములో ఉన్న కన్వెన్షన్ ననుసరించి జరిగిందా — అనేది ఒకటి రెండవది—అందరి కంటె ముందుగా శాసనసభ్యులకు యివ్వవలసిన అవసరం ఉన్నదా, లేదా, అనేది అయినచో ఆ రకంగా సభ్యులకు తెలియకుండా ఎందుకు యివ్వాలి— అనే విషయాలు ఉన్నవి. ప్రెస్ లో latest news రావాలని, అసెంబ్లీ వ్యవహారాలు ప్రజలు తొందరగా తెలుసుకోవాలనేది—ఉన్నది. అయితే బడ్జెటుకు సంబంధించి రెండు విషయాలున్నాయి. (1) జనరల్ గా మన ఆదాయవ్యయాలను గురించి, కార్యకలాపాలగురించి సమీక్షచేస్తూ ప్రభుత్వ విధానాలను గురించి ఆర్థికమంత్రిగారు యిచ్చే ఉపన్యాసం, (2) Taxation proposals ఈ రెండవది, బడ్జెటులో ముఖ్యమైన అంశం. ఈ taxation proposals ముందుగా public కు తెలిస్తే నష్టం వస్తుంది. నాకు తెలిసినంతవరకు పార్లమెంటరీ సాంప్రదాయాన్ననుసరించి ఆర్థికమంత్రిగారి బడ్జెటు ఉపన్యాసం సమీక్ష ముందుగా యిస్తారు Taxation proposals తరువాత యిస్తారు ఈ సందర్భంలో జాగ్రత్తగా ఉండుటకు బడ్జెటులో taxation proposals బయటపడకుండ, రెండు విభాగాలు చేస్తారు ఫలానిటైముకు పబ్లిష్ చేయాలని సీలుచేసి ప్రెస్ వారికి పంపినా ఒక్కొక్కసారి పొరపాటు కావచ్చును బడ్జెటు ప్రపోజల్సు బయటపడితే కష్టము. Taxation proposals ముందుగా ప్రెస్ కు యివ్వకుండా, ఆర్థిక శాఖామాత్యులు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తరువాత యివ్వవచ్చును ఇలాంటికేసు ఒకటి పెప్సులో వచ్చింది అక్కడ ఆర్థికశాఖామాత్యులు ముందుగా ప్రెస్ కు పంపారు. అక్కడ ఒకాయన చనిపోవుటవల్ల ఆ అసెంబ్లీ ఒకగంట adjourn అయినది తరువాత బడ్జెటు ప్రవేశపెట్టారు. ఈ లోగా రేడియో కామెంటేటర్ రేడియోలో చెప్పివేయుటవల్ల రాష్ట్రం అంతటా ప్రచారం జరిగింది దానిని ప్రివిలేజెస్ కమిటీకి పంపించారు. Breach of privilege ఉందని కాబినెట్ రిజైన్ చేయాలని కోరారు అది హౌసులో చర్చ జరిగిన తరువాత వారు చెప్పింది—అందులో taxation proposals లేవు, (2) కన్వెన్షన్ ప్రకారం యిస్తున్నాము, ఆ రకంగా యిస్తూ తగు జాగ్రత్తలు తీసుకొంటోంది ; ఆ విధంగా చూచినప్పుడు అందులో breach of privilege లేదని వారు తీర్మానం చేసినట్లు నాకు తెలిసినంతవరకు ఉన్న విషయం. ఇప్పుడు నేను మనవిచేసేది. (1) ఈ ప్రభుత్వంముందుగా ప్రెస్ కు

యివ్వడం సబబా కాదా అనేది నిర్ణయించాలి ఆరకంగా కన్వెన్షన్ ఉన్నది వివిధ పార్టీలతో సంప్రదించి, భవిష్యత్తులో అనుసరించవలసిన విధానం నిర్ణయించాలి కేంద్రప్రభుత్వం మాదిరి, taxation proposals మాత్రం, ఆర్థికమంత్రిగారు యిక్కడ తెలియజేసిన తరువాతనే ప్రెస్‌కు విడుదలచేస్తే ఏ యిబ్బంది ఉండదు ఇప్పుడు అసలు విషయం, దీనిని ఆంధ్రపత్రిక వారు ప్రచురించారు ఆ పత్రిక యిక్కడ అచ్చుకావడంలేదు మద్రాసులో అచ్చువేశారు ఇక్కడకు $4\frac{1}{2}$ గంటలకు వచ్చింది. Printing and publishing ఒకేసమయం కాదు Print చేసినంత మాత్రాన అది publishing కాదు. official గా release చేసినప్పుడు publishing అవుతుంది

మిస్టర్ స్పీకర్ : ప్రింటింగ్‌లో leakage కాదని ఎట్లా? అది safe గా ఉంటుందని ఎట్లా?

శ్రీ జి. యలమందారెడ్డి publishing విషయం వచ్చినప్పుడు అది $4\frac{1}{2}$ గంటలకు యిక్కడ release అయినది. మన హౌసు 4 గంటలకు ప్రారంభం అయినది కౌన్సిలు 6 గంటలకు ప్రారంభించారు

మిస్టర్ స్పీకర్ మనహౌసు అనగానే అది బయటప్రపంచానికి publish అయిపోయింది

శ్రీ జి. యలమందారెడ్డి : కౌన్సిలు విషయం వారు చూసుకొంటారు మనది కాదు.

మిస్టర్ స్పీకర్ అది అవసరంలేదు. మనం ప్రవేశపెట్టిన తరువాతనే పబ్లిష్ అయినది.

శ్రీ జి యలమందారెడ్డి Printing difficulties ఎప్పుడూ ఉన్నవి మంత్రిగారు బడ్జెటును గవర్నమెంటు ప్రెస్‌లో ప్రింట్‌చేయించాలి వ్రాతపూర్వకంగా అందరి సభ్యులకూ యివ్వలేదు, అందువల్ల ప్రింటింగ్ విషయంలో గవర్నమెంటు బాధ్యత తీసుకోవాలి వారి ప్రెస్‌లో ప్రింటుచేస్తున్నప్పుడు leakage అయితే proof-reader బయటపెట్టడని చెబితే మనం అంగీకరించజాలము, గవర్నమెంటు పూర్తి బాధ్యత తీసుకోవాలి. ఇప్పుడు యీ సందర్భంలో taxation proposals లేవనేది మనం చూడవలసిన అవసరం ఉన్నది. ఒక పాయింట్ మాత్రం మనందరిముందు ఉన్నది. ఇకమీదట ఆర్థికమంత్రిగారి speech అయినా సరే భవిష్యత్తులో ప్రెస్‌కు ముందుగా యివ్వవచ్చా, కూడదా అనేది మనం నిర్ణయించుకోవాలి. ఇప్పుడు పత్రికలో ప్రచురించబడిన దానికి సంబంధించినంతవరకు breach of privilege లేదని మనవిచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ . మీరు breach of privilege లేదంటారు.

శ్రీ జి. యలమందారెడ్డి ముందే చెప్పాను. బడ్జెటులో taxation proposals ముఖ్యమైన అంశం. దానికి సంబంధించి leakage ఉండకూడదు. సమీక్షకు సంబంధించినభాగం ముందుగా publish అయినా యిబ్బందివుండదు. అయినా యిదికూడ మన హౌసుకు ముందు యివ్వకుండ publishing కి యివ్వడం సబబు అవునా, కాదా, అనేది—తమరు చెప్పాలి. అది, ముందుగా గాని, హౌసులో ప్రవేశపెట్టిన తరువాతగాని, ఏ రకంగా కావాలనుకుంటే— ఆ రకంగా భవిష్యత్తులో చేసుకొనవచ్చును ఇప్పుడు జరిగినటువంటి దానిలో taxation proposals లేవు. పార్లమెంటరీ కన్వెన్షన్ ప్రకారమే జరిగినదని, యిక భవిష్యత్తులో జరగవలసినది నిర్ణయించాలని మనవిచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ ఫైనాన్సు మినిస్టరుగారూ! చెప్పండి. అసలు ఏమి జరిగింది? మీకూ ప్రెస్‌వారికీ ఖరారు ఏమిటి? దానికి భంగం జరిగిందా? ప్రెస్ వారికి ఎవరు యిస్తున్నారు, మీరు స్వయముగా యిస్తారా, డిపార్టుమెంట్ మామూలుగా యిస్తారా ?

*ఆర్థికమంత్రి (శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి) అధ్యక్షా, ఇప్పుడు గౌ. సభ్యులు కొంతనుండి పాల్గొని చెప్పారు ప్రప్రథమంగా తమరు యిది లీకేజ్ కాదన్నారు ఖచ్చితంగా అంతే

మిస్టర్ స్పీకర్ : కాదని రూలింగ్స్ ఉన్నవి

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : లీకేజ్ ఎప్పుడు అంటే—డాల్టన్స్ కేసు ఉన్నది పార్లమెంటుకు పోయేముందు, 5, 10, నిమిషాలముందు ప్రెస్‌వారికి ఒకాయనకు చెప్పడం అది లీకేజ్. అది ఖచ్చితంగా తప్పు. ఇక్కడకూడ ప్రభుత్వం, ఉద్దేశపూర్వకంగా ఎవరికో చెప్పాలనే ఉద్దేశంతో ముందు చెప్పారనే ఆరోపణ లేదు. దీనిలో 3, 4 భాగాలు ఉన్నవి. ఒకటి, తమరు చెప్పినట్లు మనకు కన్వెన్షన్‌గా వస్తోంది, ఇవాళ యిది కొత్త కన్వెన్షన్ కాదు. ఇంతకుముందు ఎక్బోటేగారు చెప్పారు. ఇదివరకు హైదరాబాదులో కూడ అట్లు చేస్తున్నారని చెప్పారు. అనేక రాష్ట్రప్రభుత్వాలలో చేసేవారు, కేంద్ర ప్రభుత్వంలో కూడ చేసేవారు. ఇక్కడకూడ మొట్టమొదట గోపాలరెడ్డిగారు ఆర్థికమంత్రిగా ఉన్నప్పుడు ఫిబ్రవరి 58 లో ఒక లెటర్ వ్రాశారు. హైదరాబాదు వచ్చిన తరువాత యిక్కడ యింకొకసందర్భం వచ్చింది.

మనకు స్థానికంగా కొన్ని పేపర్స్ ఉన్నప్పటికీ, మొత్తం భారతదేశం అంతటికీ పోయే పేపర్స్, ఆంధ్రప్రదేశ్ అన్ని ప్రాంతాలకు పోయే పేపర్స్— హిందూ, మద్రాస్ మెయిల్ మొదలైనవి...

మిస్టర్ స్పీకర్ · అసలు అవి ఎన్ని ఉన్నవి ? మీ ఇష్టంవచ్చిన పేపర్స్‌కు మాత్రమే ఇస్తారన్నమాట.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి . హిందూ, మద్రాస్ మెయిల్, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, ఆంధ్రపత్రిక, ఆంధ్రప్రభ, (ఆంధ్రజ్యోతి ఈ సంవత్సరమే వచ్చింది) ఇవి చాలాభాగం మద్రాసులోనే ప్రింట్ అవుతున్నాయి బడ్జెట్ ఇక్కడ ప్రెజంట్ చేయబడిన మరుసటిరోజే (యాజ్ సూన్‌యాజ్ పాసిబుల్) పబ్లిక్ అందరికీ తెలియాలనే సంకల్పంతో యీ కన్‌వెన్షన్ ఇదివరకే గోపాలరెడ్డి గారి టైమ్‌లోనే స్టార్ట్ చేయబడింది. శ్రీ గోపాలరెడ్డిగారు 1958 ఫిబ్రవరిలో అప్పటి మద్రాస్ గవర్నమెంట్ ఛీఫ్ సెక్రటరీగారికి ఇలా ఒక ఉత్తరం వ్రాసినారు—

"My dear Sri Satyanadan,

(Chief Secretary to Madras Government—retired now, Sir)

As we did last year, through the Finance Secretary (అంటే 1957 లో కూడా జరిగింది అన్నమాట) I am sending my budget speech both in English and Telugu. The Telugu copies my be given to the representatives of the 'Andhra Patrika' and 'Andhra Prabha' who will come and meet you at the Secretariat. The English Copies may be given to the English Dailies and if needed, to the Tamil Dailies also The representatives will meet you round about 11 O'clock on the 26th. I give the speech at 4 p.m. on that day, and they should be told not to publish before 5 p.m. on that date. The Press Representatives of Madras papers in Hyderabad are being told that their counter-parts would contact you at 11 a.m. on the 26th. Hope you will be able to distribute them.

Thanking you."

This is the letter, Sir, addressed in the year 1958. Then, subsequently, in the year 1959 also a similar letter was addressed. I will read it:

"To

Sri T. N. S. Raghavan, I. C. S.,

(Chief Secretary to the Government of Madras).

Dear Sir,

I am desired by the Finance Minister, Andhra Pradesh to send to you copies of budget speech for the year 1959—60 for distribution to the English, Telugu and Tamil Dailies of Madras (Two copies for each paper). I shall be sending 10 copies each of the Telugu and English versions by plane tomorrow, the 19th February. The speech will be delivered in the Andhra Pradesh Legislative Assembly at 4 p. m. on the 20th February, 1959 and the newspapers' representatives in Madras

మిస్టర్ స్పీకర్ . సరే అట్లా జరుగుతున్నది రెండు మాటలు చెప్పండి అది ఎవరు ఇస్తున్నారు ? ప్రెస్‌కు ఇచ్చేవారు ఎవరు ? జనరల్ కన్‌వెన్‌షన్ ప్రకారం—మీరు ఇస్తున్నారా ? మీ డిపార్ట్‌మెంటువారు ఇస్తున్నారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి మేము సాధారణంగా చీఫ్ సెక్రటరీకి పంపిస్తాము లేకపోతే — పబ్లిక్ ఇన్‌ఫర్మేషన్ ఆఫీసరుగారు స్పెషల్ మెసంజర్‌గా పోయి, అక్కడి రిప్రజెంటేటివ్స్‌ను మీట్ అయి, ఏ 11 గంటలకో వాళ్ళకు ఇచ్చి "ఇదిగో – లెజిస్లేటివ్ అసెంబ్లీలో సాయంత్రం 4 గం లకు ఇది డెలివర్ చేస్తారు. దానితర్వాత ఇది పబ్లిష్ చేయాలి" అని చెబుతారు ఆ విధంగా చెప్పి ఇస్తారు

మిస్టర్ స్పీకర్ మీరు ప్రత్యేకంగా ఉత్తరము వ్రాయనక్కరలేదు. అవేపోతాయి ఆటోమాటిక్‌గా జరుగుతున్నది

Your Information Department is giving them automatically to the Press. You have nothing to do. According to convention they are giving it.

*Sri K. Brahmananda Reddy*: The convention is followed every year, Sir. ఉద్దేశం ఏమంటే...

మిస్టర్ స్పీకర్ . ఉద్దేశం అందరికీ తెలుసు. వెంటనే పబ్లిక్‌కు తెలియాలనే ఉద్దేశంతో ఇస్తున్నారు. సరే — అయితే యీ సంవత్సరం ఆంధ్రపత్రికకు ఎన్నిగంటలకు ఇచ్చారు. మన బడ్జెట్ 20 వ తారీఖు నాలుగుగంటలకు ప్రజంటు చేశారు. అక్కడ ఎప్పుడు ఇచ్చారు ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : ఆ రోజే ఉదయం 11 గంటలకు ఇచ్చారు. అన్ని పేపర్సుకు ఇచ్చారు.

I will come point by point, because I have to cover several aspects including this

"  the local representatives of newspapers at Madras are being requested to contact your office at about 11 a. m. on 20th February and take delivery of the copies. They may kindly be informed that the matter should not be published or otherwise used before 5 p. m. on 20th February.

ఈ సంవత్సరం లెటర్ కూడ ఉన్నది శ్రీ గోపాలరావ్ ఎక్కోటేగారు చెప్పినట్లు ఇది ఒక కన్వెన్షన్ ప్రకారము జరుగుతున్నది శ్రీ యలమందా రెడ్డిగారు చెప్పినట్లు బడ్జెటు సాధారణంగా రెండుభాగాలుగా ఉంటుంది. (1) టాక్సేషన్ ప్రపోజల్స్ (2) వేరే మామూలు బడ్జెట్ స్పీచ్ సెంట్రల్ గవర్నమెంటులో కొన్నాళ్ళక్రితం బడ్జెటు రెండుభాగాలుగా ఉంచి, మామూలుగా ఇప్పుడు మన బడ్జెట్ లాంటిది ముందుగానే ప్రింట్ చేస్తారు ఏవైతే టాక్సేషన్ ప్రపోజల్స్ ఉంటాయో, అవి ప్రెస్ కు పంపించకుండా రోనియో చేసి వేరే సెపరేటుగా ఇస్తారు.

మిస్టర్ స్పీకర్ . మీరుకూడ బడ్జెటు రెండుభాగాలుగా వేస్తున్నారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి , లేదండి ఎందుకంటే - మనకు టాక్సేషన్ ప్రపోజల్స్ లేవు

మిస్టర్ స్పీకర్ : టాక్సేషన్ ప్రపోజల్స్ ఉన్నప్పుడు ఏమిచేస్తారు ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : ఇంతవరకు లేవు ఇంతవరకు టాక్సేషన్ ప్రపోజల్స్ బిల్సురూపంలో తేవటం జరుగుతున్నది బడ్జెట్ లో టాక్సేషన్ ప్రపోజల్స్ ఉంటే - ప్రెస్ కు ఎప్పుడివ్వాలి, ఎట్లా ఇవ్వాలి అనేదానికి వేరే కన్వెన్షన్స్ ఉన్నవి మన బడ్జెట్ పబ్లికేషన్సుపై ఇక్కడ జరిగిన చర్చ పేపర్స్ లో చూసిన తర్వాత ఆంధ్రపత్రికవారు మనకు ఒక లెటర్ వ్రాశారు. ఆ లెటర్ ఇది—

"Sir,

With reference to the point of order on the floor of the Council by Sri Raja Rao, about publication of budget proposals for 1960-61 in 'Andhra Patrika' dated 20th February we submit to you that no breach of privilege is involved due to the following reasons:

Copy of the budget speech is given every year to the newspapers some hours ealier to its presentation to

the Legislature so that newspapers may have enough time to prepare and be able to release to the public in time This applies almost to every budget. Only technical formalities are observed not to release it before its presentation to the Legislature. The fact that advance copies are usually given to the newspapers even before they are presented to the Legislature shows that it is only a technical formality and that formality has been observed by us. This year a copy of the budget proposals was given to us on 20th morning at about 9 a. m. by a representative of the Information Department of Andhra Pradesh Government at Madras. It is mentioned on the title page of the copies that proposals should be presented to the legislature on 20th. A news item that was published earlier said that the budget will be presented to the Assembly at 4 p. m. on the 20th. (That is true). The moment the Finance Minister presents it to either House, the budget becomes public and newspapers can release it any moment after that to the public. The present budget was presented by the Finance Minister to the Assembly at 4 p. m. on the 20th. The "Andhra Patrika" publishes a special Hyderabad Air Edition every day. This edition is sent by Airlines Plane which leaves Madras at 3 p. m. and reaches Hyderabad Air Port at 4-30 p.m. in the city of Hyderabad. Copies are distributed usually by about 5-30 p. m. in the city of Hyderabad. The issue of 'Andhra Patrika' containing budget proposals was sent in usual course by the same plane, which arrives in Hyderabad air port only at 4-30 p. m. i. e. half an hour after the budget has been presented to the Assembly. Our paper containing budget proposals was available to the public only after the Finance Minister has presented the same to the Legislative Assembly and this edition is not distributed any where else except Hyderabad. Other papers in their respective places of publication released the proposals there in the same evening. This does not involve any breach of privilege or understanding. We believe we have clarified the position.

Yours faithfully."

మిస్టర్ స్పీకర్ . కాబట్టి వారిని నమ్మటంలో ఉన్నది—మనం....

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి Mere printing is not publication అన్నదికూడ గమనించవలసిన ముఖ్యమైన విషయము. ఈ సందర్భంలో తమ నోటీసుకు ఒక విషయం తీసుకురావలచుకొన్నాను—

I am reading an exact case on all fours with the present one, from the Journal of Parliamentary Information - Volume I - published by Lok Sabha at pages 186-187. On the 11th March, 1955, Moulvi Abdul Ganidar asked for leave to move a motion of privilege regarding leakage of the budget. It is a very short one, Sir. It is very important. He said that the Finance Minister made available to the press copies of the budget proposals before their presentation to the House. He also said that it was not necessary that the leakage in actual words should take place. The fact of supplying copies of the budget before its presentation to the House in itself constituted a leakage since it could well have led to disclosure of the budget proposals. The Speaker gave his ruling as observed hereunder:

"It is an old convention dating back, I believe, to 1937, to give advance copies to the press and this concession to the press has not so far been abused. The same practice holds good in other States and even at the Centre The Press is as important a part of the democratic organization as any Legislative Chamber. It is always taken into confidence in important matters. We are all engaged in a common endeavour which is the service of the common man. Leakage is that which leaks out. The Member has not shown that any leakage has taken place which might have had the effect of obstructing the financial markets of the State. I therefore hold that there has been no leakage as such and accordingly refuse to give consent to the moving of this motion. I would however suggest that the Government may examine its present practice in this connection."

మిస్టర్ స్పీకర్ : రెండు రోజులలో ruling యిస్తాను. ఈ practice సరైనదా కాదా గవర్నమెంటు ఏమిచేస్తే బాగుంటుంది ? Press కు యివ్వడం బాగా ఉంటుందా లేదా, యిచ్చినట్లయితే privilege అవుతుందా కాదా ?

Select Committee reports publish చేయనివ్వడం లేదు ఇదిమాత్రం ఎందుకు చేయాలి Press అయితే మాత్రం Members కు చెప్పకుండానే ఎందుకు యివ్వాలి? Printing కు పంపించేటప్పుడు leakage కావడానికి ఏమేమి chances ఉన్నాయి, యివన్నీ ఆలోచించి నాకు తోచిన ruling రెండురోజులలో యిస్తాను ఈ విషయం యింతటితో ముగిసింది

## POINT OF INFORMATION

### *Re: Letter of resignation from Sri S. B. P. Pattabhirama Rao, Minister for Education*

మిస్టర్ స్పీకర్ . శ్రీ పట్టాభిరామారావుగారిని గురించి తేప తేప ప్రశ్న వేస్తున్నారు Unfortunately High Court have made adverse remarks ఇప్పుడు appeal లో ఉన్నదా లేదా? Leave for appeal పిటిషన్ పెట్టారా?

ముఖ్యమంత్రి (శ్రీ డి. సంజీవయ్య) . పెట్టారు

మిస్టర్ స్పీకర్ Pending గా ఉన్నదా?

శ్రీ డి. సంజీవయ్య · అవును,

మిస్టర్ స్పీకర్ . ఉన్నట్లయితే అది *sub-judice*. ఇంక దాని విషయం ఎత్తుకొని మాట్లాడకండి. తేపతేపా మంత్రుల గురించి గల్లంతుచేస్తే ఎట్లా? మనం ఒక dignity తో పోవాలి ఆయన యిక్కడ కూర్చోవచ్చునా? కూర్చో కూడదా? Until his resignation is accepted, he is a Minister. Accept చేయడం చేయకపోవడం అనేది Chief Minister గారి విషయం. ఆయన తప్పో ఒప్పో చేశాడు. ప్రతివాళ్ళకు appeal చేసుకునే హక్కు ఉన్నది. I am not entitled to discuss the judgment of the High Court. వారు తప్పు అన్నారు. ప్రభుత్వమువారు appeal చేసుకుంటు న్నారు. కనుక అది అయ్యేంత వరకు ఆ విషయం ఎవరూ ఎత్తుకోకండి వేరే మీరు పట్టాభిరామరావుగారిని criticise చేయండి, ఈ విషయం ఎత్తుకోకుండా. Administration విషయం వచ్చినప్పుడు జీతాలు యివ్వవద్దని చెప్పండి కాని ఈ విషయం మాత్రం ఎత్తుకోకండి.

## CONDOLENCE MOTION

### *Re: Demise of Sri G. B. Pant, Union Home Minister*

మిస్టర్ స్పీకర్ ఇవ్వాళ దేశమంతా అంధకారంలో మునిగింది. గౌరవనీయులైన గోవిందవల్లభపంత్ గారుమరణించారు. He is the greatest Statesman and the noblest patriot of modern India పెద్దవాడు. పోయినాడు. కొండపోయింది. నెహ్రూగారు ఉన్నారు He is very strong in foreign policy కాని internal affairs లో వల్లభాయ్ పటేల్ గారి తరువాత గోవిందవల్లభపంత్ గారు మనలనందరను నడిపిస్తున్నారు కొండపోయింది, హిందూదేశం అంధకారంలో మునిగింది దీనిని గురించి ఒక తీర్మానం Chief Minister గారు పెడతారు

**Sri D. Sanjivayya*: I beg to move the following resolution :—

"This House places on record its deep sense of sorrow at the demise of Sri G. B. Pant, Union Minister and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

*Mr. Speaker*: Motion moved.

శ్రీ డి. సంజీవయ్య · అధ్యక్షా, తమరు తెలవిచ్చినట్లు యావద్భారతదేశం ఈ రోజు అంధకారంలో మునిగిపోయింది పూజ్యులు గోవిందవల్లభపంత్ గారు ఈ ఉదయం 8-50 నిముషములకు పరమపదించారు. గత 14 రోజులుగా వారికి అస్వస్థతగా ఉన్నసంగతి అందరికీ తెలిసినదే. ప్రతి ఉదయం, సాయంత్రం రేడియోల దగ్గర ఏమివార్త వస్తుంది, వారి పరిస్థితి బాగుపడుతుందా. లేదా అనే విషయాన్ని చాల ఆతృతగా వినడానికి అందరముకూడ ప్రయత్నంచేస్తూ ఉండేవాళ్ళం. ఢిల్లీలోఉండే ప్రజానీకం వేలసంఖ్యలో వారి యింటిముందు నిలబడి ఏమి వ్రాస్తారు డాక్టర్స్ బులిటెన్ అని చాల ఆతృతగా చూస్తున్నటువంటి సంగతి కూడ అందరికి తెలిసినటువంటిదే వారికి ఈ ఖాయిలా వచ్చిన తరువాత consciousness కూడ రాలేదు Unconscious గానే ఉంటూ ఉండినారు ప్రతిరోజు ప్రధానమంత్రిగారు, రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ గారు, ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ గారు వగైరా పెద్దలందరు వెళ్ళిచూడడం తటస్థిస్తున్నది. వారి చరిత్ర ఎవరికి తెలియనటువంటిది కాదు. ఈనాడు ప్రత్యేకంగా నేను చెప్పవలసిన అగత్యం లేదు వారు 1887 వ సంవత్సరంలో వారు advocateగా enroll అయినారు అటుతరువాత అన్ని ఉద్యమాలలో పాల్గొని అమోఘమైన, అనన్యసామాన్యమైన సేవచేసినారు ఉద్యమాల సందర్భంలో లాఠీచార్జి చేసినప్పుడుగాని, పోలీసులను ఎదుర్కోవడంలో గాని వారు చూపెట్టినటువంటి ధైర్యం, సాహసం చాల ప్రశంసనీయమైనటువంటివి ఇటీవల మన పబ్లిక్

వర్క్సశాఖామాత్యులు ఢిల్లీకి వెళ్ళినప్పుడు ప్రధానమంత్రిని కలుసుకున్నారు గత నెల 24 వ తేదీన ఈనాడు దేశంలో ఎవరైన ప్రప్రథమంగా మాట్లాడుకొనే సంగతి ఏమిటి? పంత్‌గారి ఆరోగ్యం ఏవిధంగా ఉన్నది అని అది మాట్లాడుతూ ఉండినప్పుడు పండితజవహర్‌లాల్ నెహ్రూగారు కన్నీరు పెడుతూ ఒక సంఘటన జ్ఞాపకం చేసుకున్నారు. "లాఠీజార్జి జరుగుతున్నది కొడుతున్నారు మేము యిద్దరం క్రిందపడి పోయినాము పడిపోయినప్పటికీ నన్ను విశేషంగా కొడుతూ ఉంటే దగ్గర ఉన్న పంత్ వచ్చి నామీదపడి ఆ దెబ్బలన్నీ తానే receive చేసి నన్ను కాపాడినారు" అని ఆ సంఘటనను జ్ఞాపకం చేసుకుని కన్నీరు కార్చిన సంగతి నాకు జ్ఞాపకం వస్తున్నది వారు అనేకసంవత్సరాలు ఉత్తరప్రదేశ్ Congress Legislature Party కి నాయకునుగాఉన్నారు 1935 సంవత్సరం Central Legislature లో కూడ ఉన్నారు 1937-39 తరువాత 46 నుంచి 55 దాకా అక్కడ ముఖ్యమంత్రిగా ఉన్నారు 1955 నుంచి Home Minister గా ఉంటూ వచ్చినారు. తమరు శెలవిచ్చినట్లు విదేశాంగనీతికి సంబంధించి పండిత జవహర్‌లాల్ నెహ్రూ చాల అమోఘంగా కార్యక్రమం నడిపిస్తున్నారు ఆంతరంగిక వ్యవహారాలకు సంబంధించిన విషయాలన్నీ క్షుణ్ణంగా పరిశీలనచేసి దిగ్విజయంగా, ప్రశంసనీయంగా వీరు నడిపిస్తూ వచ్చినారు. వారు లేనిలోటును తీర్చడం సాధ్యంకానిపని. వారి యొక్క సేవను గుర్తుయందు ఉంచుకొని, వారి యొక్క దేశభక్తిని, వారి యొక్క సేవానిరతిని, వారి యొక్క మేధస్సును, వారి యొక్క పరిపాలన దక్షతను దృష్టియందు ఉంచుకొని భారతరత్న అనే బిరుదు యిచ్చినారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మన దేశంలో highest award అది. దానికంటె మించినది ఏదీలేదు జవహర్‌లాల్ నెహ్రూ, రాజగోపాలాచారిగారు, సర్ సి. వి రామన్ గారు, కార్వేగారు, పంత్‌గారు, యిటీవలనే బి. సి రాయ్‌గారికి, పురుషోత్తమ దాస్ టాండన్‌గారికి యివ్వడం తటస్థించింది. ఇటువంటి పెద్ద బిరుదాన్ని కూడ పొందినారు. అటువంటివారు పోవడం చాల దురదృష్టకరము ఈనాడు ఉదయం వారు పరమపదించే సమయానికి వారి ప్రక్కనే మన అధ్యక్షులు రాజేంద్రప్రసాద్‌గారు, Defence Minister కృష్ణమీనన్‌గారు, కాంగ్రెసు అధ్యక్షులు సంజీవరెడ్డిగారు కూడ ఉన్నారు. వారి భార్య, ఒక కుమారుడు, యిద్దరు కూతుళ్ళు కూడ అక్కడే ఉన్నారు. ఇటువంటి ఘోరమైన ఆపద మనకు సంభవించింది. వారి ఆత్మకు శాంతి కలుగుగాక అని ప్రార్థిస్తూ, వారి కుటుంబానికి సానుభూతి తెలియజేయాలని నేను ఈ తీర్మానాన్ని ప్రతిపాదిస్తున్నాను

*శ్రీ జి. యల్లమందారెడ్డి : అధ్యక్షా, తమరు, ముఖ్యమంత్రిగారు సెల విచ్చిన విషయాలతో ఏకీభవిస్తూ, శ్రీ పంత్‌గారి మరణం దేశమునకంతటికి తీరని నష్టమని తెలియజేయుచున్నాను. బ్రిటిష్ సామ్రాజ్యవాదమునకు వ్యతిరేకముగా పోరాడిన నాయకులలో అగ్రశ్రేణికిచెందిన నాయకులు వారు. వారి అనుభవము, వారి పరిపాలనాదక్షత యింక మనదేశము పొందే అవకాశము లేకపోతున్నది. వారు ఉత్తరప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగానుండినారు తరువాత, మనదేశములో రెండవస్థానము నాక్రమించుచున్న హోంశాఖామాత్యులుగా పరిపాలన సాగిస్తూవచ్చారు వారు చనిపోవడం దేశమునకు తీరని నష్టమును గొనితెచ్చినది. వారి కుటుంబమునకు సానుభూతిని తెలియజేయవలయుననే యీ తీర్మానముతోను, ముఖ్యమంత్రిగారు చెప్పిన విషయములతోను ఏకీభవిస్తున్నాను. మా పార్టీ తరపున వారి కుటుంబమునకు సానుభూతిని తెలియజేయుచున్నాను

*శ్రీ పి. రాజగోపాల్‌నాయుడు : అధ్యక్షా, మనదేశమునకు పటేల్ తరువాత పటేల్ అంతటివారు శ్రీ పంత్‌గారు. మీరు చెప్పినట్లుగా మన దేశమునకు కొండపోయినది ఆయన దృఢనిశ్చయం, కార్యదీక్ష, పరిపాలనా సామర్థ్యము మనదేశమునకు ఇంక వినియోగించుకొనే అవకాశంలేదు. ఆయన లేని లోటు తీరేదికాదు. యువకులు ఆయనను ఆదర్శంగా పెట్టుకుని దేశసేవ చేయవలయునని నేను చెబుతున్నాను. ఆయన ఆరోగ్యం ఆ విధంగా చెడిపోవడానికి కారణం ఆయన తిన్న లారీ దెబ్బలే. ఆరోగ్యం ఎంత చెడిపోయినప్పటికి, ఆయన దృఢమనస్తత్వంతో దేశసేవ చేసినారు. వారి కుటుంబమునకు మా పార్టీ తరపునకూడ గాఢసానుభూతిని తెలియజేస్తున్నాను.

*శ్రీమతి సి. అమ్మన్నరాజా (అత్తిలి): అధ్యక్షా, మన నేషన్ బిల్డర్సులో ఒకరైన శ్రీ పంత్‌గారు పోవడం మన దురదృష్టం ఇది దేశానికి తీరనిలోటు. దేశము కొరకు ఇంతటి త్యాగం చేసిన మహానుభావుడు శాశ్వతంగా వుంటే ఎంతో బావుంటుంది. కాని, అది జరిగేదికాదు. కాలచక్రంలో అందరూ పోవలసినదే. చివరి నిముషము వరకు తన డ్యూటీని నిర్వర్తిస్తూ, దేశానికి పూర్తిగా అంకితమైపోయిన ఇటువంటివారి జీవితములను ఆదర్శంగా తీసుకుని మనం మన విద్యుక్తధర్మమును నిర్వహించవలసియున్నది. వారు పోవడమువలన దిగజారిన శక్తికూడ భగవంతుడు నెహ్రూగారికి ప్రసాదించుగాక యని ప్రార్థిస్తున్నాను. ఈ తీర్మానముతో ఏకీభవిస్తూ నా విచారమును వెలిబుచ్చుచున్నాను.

మిస్టర్ స్పీకర్ . దీనికి హిందూదేశంలోని ప్రతివాడు బాధపడతాడు. మనమిప్పుడు దిక్కుతెలియనిస్థితిలో నున్నాం. ఇది ఉపన్యాసాలవలన తేలేది

కాదు. ఆయన అడుగుజాడల్లో–in our own light, in our own humble way we must try to walk. అంతకంటె చేసేదేమీలేదు. కనుక అందరూ మాట్లాడవలసిన అవసరంలేదు తీర్మానం ఓటుకు పెడుతున్నాను

The question is:

That this House places on record its deep sense of sorrow at the demise of Sri G. B. Pant, Union Home Minister and conveys its deep sense of sympathy to the members of the bereaved family.

దుఃఖముతోను, మనమీ తీర్మానమును చేద్దాము. అందరము లేచి రెండు నిముషాలు నిలుచుందాము.

(సభ రెండునిముషములు నిలువబడి మౌనమును పాటించినది)

The motion was adopted *nem con*.

దుఃఖముతో, కన్నీళ్ళతో, హృదయావేదనతో యీ తీర్మానము ఏకగ్రీవముగా ఆమోదింపబడినది.

మిస్టర్ స్పీకర్ : రేపు ఉదయం 8-30 గం. లకు యీ సభ వాయిదా పడుతున్నది.

*(The House then adjourned till* 8-30 *a. m. on* 8-3-1961)

★